

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,5 అక్టోబర్ 2025

8 పేజీలు


### ఆటో డ్రైవర్లకు అండగా

# కూటమి సర్కార్

**- గత ప్రభుత్వానికి, కూటమికి తేడా గమనించాలి : కేంద్ర మంత్రి వర్మ**





**భీమవరం,మేజర్‌న్యూస్** : ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్ ఉంటుందని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ భరోసానిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవలోకార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ చదలవాడనాగరాణి,శాసనసభ్యులు,పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ ప్రారంభించారు. ఈసందర్భంగా భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఆటోలో తమ ప్రయాణ అనుభూతులనుగుర్తు చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో8,489 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 12.73కోట్లు జమచేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆటో గ్రామీణ ఆర్థికవ్యవస్థకు పట్టుకొమ్మ అని కొనియాడారు. ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడం కోసం ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధంచేసి అమలు చేస్తుం దన్నారు. నియోజకవర్గాల వారీగా తణుకు 1,317 మందికి రూ. 1,97,55వేలు,పాలకొల్లు1,139 మంది కి 1,70,85,వేలు తాడేపల్లిగూడెం 1,265 మందికి రూ. 1,89,75వేలు,

- తరువాయి 2లో..

### 'ఆటో డ్రైవర్ల సేవలో'

# చారిత్రాత్మక నిర్ణయం

**- రాష్ట్రంలో 2,90,669 మందికి రూ.436కోట్లు**
**- ఆటో,మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లుకు రూ.15 వేలు సాయం**





**నూజివీడు,మేజర్‌న్యూస్** : నూజివీడులో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఖాకీ డ్రస్ ధరించి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సభాస్థలికి భారీఎత్తున ఆటోలతో ర్యాలీ, ఆటోను స్వయంగా నడిపి సభాస్థలిగా చేరుకున్న మంత్రి పార్థసారథి. మంగళహారతులతో ఘన స్వాగతం పలికి మంత్రి నుదుటన మహిళలు కుంకుమ తిలకందిద్దారు. నూజివీడులోని ప్రభుత్వఆసుపత్రి వెనుకవైపుగల నందనంతోటలో ఏర్పాటుచేసిన "ఆటోడ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రికొలుసుపార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు సన్మానం చేసి, నూజివీడు నియోజవర్గం 1996 మందికి రూ 2.99 కోట్లు నమూనా చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూరాష్ట్రం,ప్రతి నియోజకవర్గం ఆటోడ్రైవర్ల సేవలోపథకంఒక పండుగ వాతావరణం లో జరిగాయని,ప్రతి ఆటో డ్రైవరు

- తరువాయి 2లో..





# చంద్రబాబు సమర్థ పాలనకు

# నిదర్శనం సీఎంఆర్ఎఫ్

**- 29 మందికి రూ.23లక్షల చెక్కులు అందజేసిన మంత్రి నిమ్మల**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు సమర్థ పాలనకు పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిదర్శనమని రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుఅన్నారు. పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో శనివారం సాయంత్రం పాలకొల్లు నియోజకవర్గంలో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 29మందికి 23లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మంచిచేసే కూటమి ప్రభుత్వంను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని,జరిగిన మేలును పదిమందికి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. గ్రామస్థాయి నుంచి నావరకు కూటమి నాయకులంతా సేవా దృక్పథంతో పనిచేస్తున్నారన్నారు. వారంవారం పెద్ద ఎత్తున

- తరువాయి 2లో..

# యువకుడి హత్య కేసులో ఆరుగురు

# నిందితుల అరెస్టు

**- విలేకర్ల సమావేశంలో డిఎస్పి విశ్వనాథ్ వెల్లడి**



**తణుకు,మేజర్‌న్యూస్:** తణుకులో అదృశ్యమై అనంతరం దారుణ హత్యకు గురైన యువకుడి కేసులో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు. తణుకులో మీడియా సమావేశంలో శనివారం వివరా లు వెల్లడించిన తాడేపల్లిగూడెం డిఎస్పి విశ్వనాథ్. నిందితులు న్యాయవాది తిర్రే సత్యనారాయణ రాజు,వల్లూరి పండు బాబు అలియాస్ పండు, సరెళ్ల సాయికృష్ణ అలియాస్ సాయి, బంటు ఉదయ్ కిరణ్ అలియాస్ బన్నీ,గంటా

- తరువాయి 2లో..

### ఇచ్చిన హామీలే కాకుండా చెప్పని

# పథకాలు కూడా అమలు

**- జిల్లాలో 10 వేల 655 మంది లబ్ధిదారులకు రూ.16 కోట్లు జమ**
**- ఆటో డ్రైవర్ల సేవలో' పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్**





**ఏలూరు,మేజర్‌న్యూస్** : దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారులకు రూ. 15 వేల చొప్పున చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని 10వేల655 మంది లబ్ధిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాను రాష్ట్రంలోని అభివృద్ధిలో మొదటి 5 స్థానాలలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీఎస్టీ 2.0లో 800కు పైగా వస్తువులపై పన్నులను తగ్గించామన్నారు. కొత్త ఆటో కొనుగోలులో 24 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో 10 వేల 655 మంది

- తరువాయి 2లో..

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి సర్కార్

**మొదటిపేజి తరువాయి**

భీమవరం1,244 మందికి 1,86,60వేలు, ఆచంట 805 మందికి రూ. 1,20,75,వేలు,ఉండి 1,536 మందికి రూ. 2,30,40వేలు, నరసాపురం 880 మందికిరూ. 1,32 లక్షలు,ఉంగుటూరు నియోజకవర్గం లోని గణపవరం 303 మందికి రూ. 45,45వేలులు జిల్లాలోని మొత్తం 20 మండలాల్లో 8,489 మందికి రూ. 12,73,35వేలు ఆటో డ్రైవర్ల సేవా పథకంలో భాగంగా ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నగదును జమ చేయడం జరిగిందని తెలిపారు. శాసనసభ్యులు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసినప్పుడు తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆటోడ్రైవర్లు తమకు విన్నవించారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం చంద్రబాబునాయుడుకు ఆటో డ్రైవర్ల తరపున ఎమ్మెల్యే రామాంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. ఆటో డ్రైవర్లసేవలో రాష్ట్రముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, అధికారులు, ఆటో చోదకులు, తదితరులు వర్చువల్‌గా తిలకించారు. పశ్చిమగోదావరి జిల్లాకి సంబంధించి 8,489 మంది లబ్ధిదారులకు రూ. 12.73 కోట్ల రూపాయల నమూనా చెక్కును ఆటో యూనియన్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అందజేయడం జరిగింది. తొలుత భీమవరం ఓల్డ్ బస్టాండ్ నుండి 200 ఆటోలతో ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీని శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ నుండి ఆటోలోనే జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రయాణించి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. చివరిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజును ఆటోలో ఎక్కించుకొని స్వయంగా ఆటో నడపడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.సత్యనారాయణ, జిల్లా చేనేత అధికారి,స్పెషల్ ఆఫీసర్ కె. అప్పారావు, జిల్లా రవాణా అధికారి కేఎస్ఎన్‌బి కృష్ణారావు,ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలే కాకుండా చెప్పని పథకాలు కూడా అమలు

**మొదటిపేజి తరువాయి**

అర్హులుగా గుర్తించామని, వీరికి 15రూపాయలు చొప్పున 15.98కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ 6-సూపర్‌హిట్ అయిందన్నారు. మేయర్‌షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో వంటి గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏలూరు పట్టణంలో 1880 మంది ఆటో డ్రైవర్లకు 2.82 కోట్ల రూపాయలు అందించారన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓవి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఆర్డీఓ యం. అచ్యుత అంబరీష్,ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఉప రవాణా కమీషనర్ కరీం, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ. భానుప్రతాప్,సమగ్ర శిక్షజిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి,ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్. ఎం. ఆర్ పెదబాబు, వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంఎల్ఏ బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం. మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంపై జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిలాల శనివారం జిల్లా కలెక్టరేట్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను ప్రజలందరికీ చేరవేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ లక్ష్యసాధనలో అధికారులు, ఏజెన్సీలు, డీలర్లు, మరియు వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరిం చాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరు జీఎస్టీ లబ్ధిని పొందడానికి అర్హులే. ఈ విషయంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అని కలెక్టర్ హెచ్చరించారు. జీఎస్టీ పన్ను తగ్గింపు వల్ల ప్రజలకు లభించాల్సిన ప్రయోజనాలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే, అటువంటి వారిపై స్వయంగా గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపారులకు, వినియోగదారులకు ఎటువంటి నష్టం కలగకుండా పూర్తి అవగాహనతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక జీఎస్టీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, డీలర్లు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

# క్రైస్తవులంతా ఒలీవ చెట్టు లక్షణాలు కలిగి ఉండాలి





**- ఉజ్జీవ ప్రసంగీకులు బిషప్ జి.అబెద్నగో**

**యలమంచిలి మేజర్ న్యూస్:** క్రైస్తవులంతా ఒలీవ చెట్టు లక్షణాలు కలిగి ఉండాలని ఉజ్జీవ ప్రసంగీకులు జి.అబెద్నగో (వాడపల్లి) అన్నారు. మండలంలోని చించినాడ అరుంధతి పేటలో యేసు కృపా సువార్త సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉపవాస ఉజ్జీవ కూడికకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఒలీవ చెట్టుకు చావు లేదన్నారు. దాని ఆకులు ఎన్నడూ రాలిపోవన్నారు. అందుకే దావీదు మహారాజు కీర్తనల గ్రంథం 52వ. అధ్యాయం 8.వ వచనము ప్రకారం ఒలీవ చెట్టుతో పోల్చుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు పాస్టర్ బ్రదర్ విప్పర్తి రామారావు, విప్పర్తి కన్నమ దాస్, స్థానిక సంఘ కాపరి చొప్పల వీర కుమార్, కలిగితి పౌల్ రాజు, పేరిచర్ల పద్మావతి, విప్పర్తి బేబీ,విప్పర్తి వారి పేట,గరువు, పోలవరం, కలగపూడి తదితర సంఘాల నుంచి క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## 'ఆటో డ్రైవర్ల సేవలో'చారిత్రాత్మక నిర్ణయం

**మొదటిపేజి తరువాయి**

ఇంటికి వెలుగులు నింపాయని అన్నారు. తక్కువ సమయంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం విజయవంతం చేసిందని, ఎక్కడయినా ఒకటి లేక రెండు అర్హులు ఉంటే సంబంధిత ధృపత్రాలతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని,వారికి కూడా తప్పనిసరిగా లబ్ధిని అందజేస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించారని అన్నారు.

ఈకార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజయవాడ ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జెడ్పీ సిఇవో యం.శ్రీహరి, ఉప రవాణా కమీషనరు కరీం, కమర్షియల్ టాక్స్ సహాయ కమీషనరు శ్రీనివాసరావు మండల వివిధ శాఖల అధికారులు, యంపిపి ఆరేపల్లి శిరీష, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పురపాలక సంఘం కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమర్ధ పాలనకు నిదర్శనం సీఎంఆర్‌ఎఫ్

**మొదటిపేజి తరువాయి**

ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు ఫోటోలు ఇంట్లో పెట్టుకుని ప్రచారం చేయాలన్నారు. ఒకే రోజు 29మందికి 23 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి రామా నాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో జీవి,వల్లభశ్రీనివాస్, మండాది అవినాష్, అల్లంతాతాజీ,గడచినమీసాల రామచంద్రరావు, పొట్నూరి శ్రీనివాస్ పొట్నూరి వెంకట రమేష్ కొల్లు పవన్, తులా రామలింగేశ్వరరావు బిట్ట లక్ష్మీనారాయణ జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

**మొదటిపేజి తరువాయి**

ఫణీంద్ర బాబు అలియాస్ ఫణితోపాటు న్యాయవాది భార్య తిర్రే శిరీషను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈకేసులో మృతదేహాన్ని తరలిం చడానికి వినియోగించిన కారుయజమాని , న్యాయవాది సత్య నారాయణ రాజు సోదరుడు విజయ్ కృష్ణపరారీలో ఉన్నారు. గత నెల 23న అనుమానాస్పద స్థితిలో తణుకులో అదృశ్యమైన తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన మాడుగుల సురేష్ (25). తణుకు పట్టణానికి చెందిన న్యాయవాది తిర్రే సత్యనారాయణ రాజుపై అనుమానం ఉందని సురేష్ సోదరి ప్రశాంతి గత నెల 25న తణుకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తణుకు పోలీసులు. నాలుగు బృందాలతో గాలింపు చర్యలు సిఐ కొండయ్య చేపట్టారు. దాదాపు వారం రోజులు పోలీసులు శ్రమించి సురేష్ మృతదేహాన్ని తూర్పు గోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం రామేశ్వరం వద్ద గోదావరిలో గుర్తించారు.

సురేష్‌ను దారుణంగా కొట్టి చంపి అనంతరం గోనెసంచలో కుక్కి గోదావరిలో పడేసిన నిందితులు. న్యాయవాది సత్యనారాయణ రాజు భార్య శిరీషతో సురేష్ కు వివాహేతర సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు వెల్లడైంది. గత నెల 23న సురేష్‌ను శిరీష నివాసం వద్ద కిడ్నాప్ చేసి అనంతరం హత్య చేసి మృతదేహాన్ని కారులో తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో అన్ని కోణాల్లో శ్రమించి కేసును చేధించినట్లు డిఎస్పి విశ్వనాథ్ వెల్లడించారు. కేసులో మృతదేహాన్ని తరలించడానికి వినియోగించిన కారుతో పాటు మృతుడు, నిందితులకు సంబంధించిన మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పరారీలో ఉన్న తిర్రే విజయకృష్ణను త్వరలోనే అరెస్టు చేస్తామని వెల్లడించారు. కేసును చేదించడానికి సహకరించిన సిఐలు కొండయ్య, కృష్ణ కుమార్, ఎస్సై ప్రసాద్ తోపాటు సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# దగ్గులూరు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రజలకు కనీసం విద్య, వైద్య సౌకర్యం ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని డా అంబేడ్కర్ భవనంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువులు వక్తలు అభిప్రాయపడ్డారు. దగ్గులూరులో పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం విరమించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేస్ లక్ష్మణరావు, ఎంఎల్సి బొర్రా గోపీ మూర్తి, ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే దిగుబాటి రాజగోపాల్‌తో పాటు పలువురు వక్తలు మాట్లాడారు.

దగ్గులూరులో మెడికల్ కాలేజీ పిపిపి పద్ధతిలో నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు వలన పేద ప్రజలకు వైద్యం లభిస్తుందని అలాగే పేద ప్రజలు వైద్యులుగా మారేందుకు రిజిర్వేషన్స్ ఉపయోగపడతాయని చెప్పారు. ఇప్పటికే హాస్టల్లో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల్లో ఏడు కాలేజీలు ప్రారంభించడం సిద్ధంగా ఉన్నాయని చెప్పారు 30 నుంచి 90శాతం నిర్మాణాలు పూర్తి అయ్యాయని వీటికి 5500 కోట్లు కావలసి ఉందని శాసనసభలో చెప్పినట్లు చెప్పారు నాలుగు లక్షల కోట్లు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి 5500 కోట్లు పేదల వైద్యం కోసం కేటాయించడం గొప్ప విషయం కాదన్నారు. సభకు జీవి వి వి జిల్లా నాయకులు అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఇంకా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎన్‌వి గోపాలం దగ్గులూరు గ్రామ సర్పంచ్ పేరయ్య, జెవివి జిల్లా అధ్యక్షులు



రామలక్ష్మణ్ ఎన్జీవో కన్వీనర్ గుడాల హరిబాబు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెఫ్, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్,ప్రముఖ న్యాయవాది పూరెళ్ళ శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, దళిత నాయకులు కారం ముసలయ్య,ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ,మంచం వెంకటేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే క్రాంతిబాబు, వ్యవసాయ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడి చెట్టి రామాంజనేయులు,ఎం కె ఎం సి ఎస్ జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్,సంచార జాతి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న,ఏపీటీఎస్ తరపున నేలపూడి శ్యాంబాబు, సిఐటియు నేతలు జవ్వాద్ శ్రీనివాస్ ,దేవా సుధాకర్, బాతిరెడ్డి జార్జి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మానం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** ఈ నెల 5న జరుపుకునే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను సందర్భంగా, జై భీమ్ యువసేన ఫౌండేషన్ – గమళ్ళ పేట. ఆధ్వర్యంలో విద్యతో పాటు సమాజానికి సేవ చేస్తు సమాజ సేవలో అగ్రగామిగా, మానవతా భావాలతో సేవా మార్గంలో నిరంతరం కృషి చేస్తున్న మానవతవాది జీవి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని శంకర్ ప్రసాద్‌ని సన్మానించారు. ఆయన చేసిన విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వక్తలు విశేషంగా ప్రస్తావించారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం పాఠశాలల్లోనే కాక సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు. రాయపూడి భవాని ప్రసాద్ ఆ విలువలను ఆచరణలో చూపిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు గురువు అన్నారు. ప్రతి సంవత్సరం ఐదుగురు ఉపాధ్యాయులను సన్మానించడం ఒక ఆనవాయితిగా వస్తుందని. ఈ సంవత్సరం మానవతావాది, మున్సిపల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భవాని ప్రసాద్,వల్లూరు కింబర్లీ విద్యాలయం కరస్పాండెంట్. ప్రిన్సిపాల్ సుధా, శిరగరాపల్లి పల్లి ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ రవిచంద్ర, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బేతపూడి తెలుగు భాష ఉపాధ్యాయులు సంగటి రాజు,శ్రీ వైష్ణవి స్కూల్ ప్రిన్సిపల్ హరీష్‌ను సన్మానించినట్లు తెలిపారు.



# జంగారెడ్డిగూడెంకు స్వచ్ఛ అవార్డులు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో జంగారెడ్డిగూడెంకు పలు అవార్డులు లభించాయి. 51 జిల్లా స్థాయి అవార్డులు జిల్లాలో పొందగా ఉత్తమ స్వచ్ఛ పురపాలక సంఘంగా జంగారెడ్డిగూడెంకు లభించింది. ఉత్తమ స్వచ్ఛ లెవెల్ ఫెడరేషన్ గా ఇందిరా క్రాంతి పథం,ఉత్తమ స్వచ్ఛ పాఠశాలగా బాలుర జడ్పీ హైస్కూల్,స్వచ్ఛ పరిశ్రమల విభాగంలో నవభారత్ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ,ఉత్తమ స్వచ్ఛ పారిశుద్ధ్య కార్యక్రమాలుగా జంగారెడ్డి గూడెం మున్సిపాలిటీలో పనిచేస్తున్న దోసూరి మంగమ్మకు లభించాయి. ఈనెల 6వ తేదీన ఏలూరులో స్వచ్ఛంద అవార్డులను జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర ప్రజా ప్రతినిధులు సమక్షంలో అందించి ఆవిష్కరించనున్నారు.

# శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఏరువాక రుద్రాభిషేకం





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రుల వేడుకలు పౌర్ణమి వరకు కొనసాగిస్తూ పట్టణ ఇలవేల్పు,దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో కొలువైన అమృత బాణి లింగేశ్వర స్వామి వారికి శనివారం ఏరువాక రుద్రాభిషేకం జరిగింది. ఏరువాక రుద్రాభిషేకంకు ఆలయ ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ,కెవి విజయ పవన్ శర్మ సంయుక్తంగా నిర్వహించారు. ఈనెల 6వ తేదీన పౌర్ణమి సందర్భంగా 80వ చండీ హోమంతో శరన్నవరాత్రులు పరి సమాప్తమవుతాయని,5వ తేదీనగోపూజ జరుగుతుందని తెలిపారు. ఆలయ శాశ్వత చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు)భక్తులనుఆహ్వానించారు. పోలుపర్తి కన్నారావు, విజయలక్ష్మి దంపతులు ఆలయ అభివృద్ధికి రూ.5,116లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వర రావు, కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారని ఆలయ నిర్వాహకులు చిటికెల రాంబాబు తెలిపారు.

– అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న సమారాధన –గుర్వాయిగూడెంలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శనివారం మూడవరోజు అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్నవాసుస్వామి,గుంట్లవెంకటేశ్వరరావు,కొల్లేపర కృష్ణరావు, రొక్కం కృష్ణారావు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదములు కలుగజేశారు.

# పారిజాతగిరిలో పోటెత్తిన భక్తులు





జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి స్వామివారి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. దసరా సెలవులు పూర్తి కావడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, స్వామి వారిగోవిందా మాల భక్తులు, అయ్యప్పలు, భవాని స్వాములు గిరి కంకణ ధారణతో ఏడుకొండలు కాలినడకన కొండపైకి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఈరోజు మొత్తం రూ. 1,02,370 లు ఆదాయం వచ్చినట్లు ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అబ్బిన దత్తాత్రేయ,రెడ్డి రంగ ప్రసాద్ ,దండు ధనరాజ్ ,వాసవి సాయి గణేష్, ఏలూరి ఫణి కుమార్ పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఏడుగురికి స్వల్ప గాయాలు : ఒకరికి తీవ్ర గాయాలు





పెదపాడు,మేజర్ న్యూస్ : మండలంలోని కలపర్రు టోల్ ప్లాజా వద్ద పాసింజర్ ఆటోని ఢీకొన్న గుర్తుతెలియని వాహనం, ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది దుర్గమ్మ భక్తులు. వారిలో ఏడుగురికి స్వల్ప గాయాలు,ఒకరికి తీవ్ర గాయాలు. రాజమండ్రి నుండి విజయవాడ దుర్గమ్మ గుడికి వెళ్తున్న ఒకే ఫ్యామిలీకీ చెందిన భక్తులుగా స్థానికులు గుర్తించారు. విషాయం తెలిసిన పెదపాడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్వామి వార్ల సన్నిధిలో అంతర్జాతీయ వాలీబాల్ ప్లేయర్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటే శ్వర స్వామివారిని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వారిని శనివారం అంతర్జాతీయ వాలీబాల్ బీచ్ వాలీబాల్ క్రీడాకారుడు, కస్టమ్స్ సెంటర్ టాక్స్ జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా సేవలం దిస్తున్న ముదునూరి చలపతి రామ కృష్ణంరాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలు అందించారు. వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ర్యాలీ ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన

**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్:** సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, ఆర్డీఓ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముందుగా సామర్లకోట నుండి ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో బహిరంగ ర్యాలీ ఆటోలతో నిర్వహించి, ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావులు పాల్గొన్న ర్యాలీ పెద్దాపురం మీదుగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వరకు కొనసాగింది. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో సుమారు 1657 మంది ఆటో రిక్షా, మాక్సి క్యాబ్, ఆటో క్యాబ్ లకు సంబంధించిన లబ్దిదారులకు రూ. 2 కోట్ల 48 లక్షల 55వేలు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# కోమటి తిప్పలో వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని కోమటితిప్ప గ్రామంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, బొమ్మిడి నాయకర్ నాయకత్వనికి ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండిపెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. శనివారం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది అధికారికంగా జనసేన పార్టీలో చేరారు.ఈసందర్భంగా ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడినాయకర్ అందరికీ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జగన్నాథపురం కోఆపరేటివ్ సొసైటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ కొల్లాటి రాంప్రసాద్, కోమటితిప్ప మాజీ సర్పంచ్ పైడి రత్నం రాజు వారి అనుచరులు పాలపర్తి గంగరాజు,ఊటల నరసింహ స్వామి, బొంతు గంగయ్య, బాల రాజబాబు, సోలమన్ రాజు, మోకా శ్రీను,కొల్లాటి భోగేశ్వరరావు, చేదుపరుగుల చిన్నారి, మేతల ఏసుబాబు,గొల్లమందుల అఖిల్, కొల్లాటి వెంకటేశ్వర్లు, బొబ్బనపల్లి సిహెచ్.ముత్యాలు, బొబ్బనపల్లి పెద్దిరాజు, మునియ్య, కొల్లాటి వీర్ల వెంకన్న, ఆదినారాయణ, పల్నాటి జ్యోతి ప్రసాద్, రామాని రామాంజనేయులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోమతిటిప్ప ఉప సర్పంచ్ పులపర్తి సూర్యనారాయణ ,మాజీ ఎంపీపీ సత్తినేని మోహన రావు ,మాజీ సర్పంచ్ మేకల కుమార్, సత్తినేని ముత్యాలరావు నియోజకవర్గ జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు - ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి





**- మండల సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ**


**ఉండి,మేజర్ న్యూస్:** అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తేనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ అన్నారు.

శనివారం ఉండి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు గత మూడు నెలల్లో చేసిన పనుల గురించి సమావేశంలో వివరించారు.గ్రామ సర్పంచ్ కొండవీటి సాంబశివరావు మాట్లాడుతూ తమ గ్రామంలోని స్మశాన వాటిక ఆక్రమణలో ఉందని స్థానిక శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి పరిధిలు గుర్తించాలని సర్వేయర్లకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారు నిర్లక్ష్యంగా ఇప్పటివరకు స్మశాన వాటిక సర్వే నిర్వహించలేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు వాంద్రం గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఉండి కోపల్లె రహదారి 30 లక్షలతో అవసరమైన చోట మరమ్మత్తులు పునర్నిర్మానాలు జరిపారని కానీ ఆరు నెలల్లోనే అది బూడిదలో పోసిన పన్నీరు అయిందన్నారు.

ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ, పశు సంరక్షణ కార్యక్రమాలు ఎటువంటి ప్రచారం లేకుండా నిర్వహించారని దాంతో లబ్ధిదారులు ఆ కార్యక్రమాలు ఉపయోగించుకునేందుకు ముందుకు రాలేకపోయారని అన్నారు.అనంతరం పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారి ససక్త్ పరివార అభియాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని కానీ ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ శాఖలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేవలం నలుగురు ఎంపీటీసీలు ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే పాల్గొనడంతో ఒకింత అసహానికి గురయ్యారు. అనంతరం జిఎస్టి బ్రోచర్స్ ని ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ధీమా కల్పించిన కూటమి ప్రభుత్వం




**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఆటోడ్రైవర్ సేవలో పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కి 15 వేల రూపాయలు చొప్పున అందించే కార్యక్రమం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించి ఆటో రిక్షా, మాక్సి క్యాబ్,మోటార్ క్యాబ్ డ్రైవర్స్ మొత్తము 1265 మందికి ఒక కోటి 89 లక్షల 75 వేల రూపాయల మెగా చెక్కు ను అందించే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రోడ్లు లేక గోతులమయంతో ఉన్న రహదారులలో ఆటో కార్మికులు ప్రయాణం చేసి వారి వాహనాలు పూర్తిగా నాశనం అయ్యాయని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం హయాంలో రహదారులపై ఆటో కార్మికులు ప్రశాంతమైన ప్రయాణాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభమైన ఈ పథకం ద్వారా ప్రతి కార్మికునికి కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పని చేస్తుందని భవన నిర్మాణ,కార్మికుల సంక్షేమ సంఘం చైర్మన్ వలవల బాబ్జి అన్నారు. అభివృద్ధి చూడలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.బిజెపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ నరిసే సోమేశ్వరరావు మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆటో డ్రైవర్ అవతారం ఎత్తి ఆటో నడిపారు.

# హామీలు అమలు పరిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



**- తణుకు నియోజకవర్గంలో 1315 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి**

**ఇరగవరం మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం హామీలను మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానేదే అని శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం ఇరగవరంలో ఏర్పాటు చేసిన వాహన మిత్ర అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. స్త్రీశక్తి పథకం ద్వారా నష్టపోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసికెళ్లిన ఆటో డ్రైవర్లకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఏడాదికి రూ.15 వేలు పరిహారం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమాన్ని ఏక కాలంలో అమలు చేస్తున్నారని చెప్పారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రెరా సభ్యులు మంత్రిరావు వెంకటరత్నం చెప్పారు. తణుకు పట్టణంతోపాటు తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించిన లబ్ధిదారులకు పరిహారాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని 1315 మందికి రూ.15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగు తెగుళ్ల నివారణకు కషాయాల తయారీ



**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్,** కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామంలో బిఆర్సి నిర్వాహకులు నజీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఈరోజు బ్రహ్మాస్త్రం తయారు చేయడం. ఈ కార్యక్రమంలో బిఆర్సి నిర్వాహకులు నజీర్ ఖాన్ మాట్లాడుతూ ఆకు ముడతకు పచ్చ పురుగుల నివారణకు బ్రహ్మాస్త్రం ఉపయోగించాలని తెలియజేయడం జరిగింది. రైతులు మరింత అవగాహనతో ప్రకృతి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పురుగుమందులు లేని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించడంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. బి ఆర్ సి సెంటర్ల ద్వారా బియ్యం పప్పులు నూనెలు కషాయాలు ద్రావణాలు గ్రోత్ ప్రమోటర్స్ మొదలైనటువంటి ఉత్పత్తులన్నీ కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవి శేష వేణి, గంగా భవాని. రైతులు ,మహిళలు పాల్గొన్నారు.

## హైస్కూల్ లో వన్యప్రాణి వారోత్సవాలు



**మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్ :** అంతరించిపోతున్న వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తామని కైకలూరు డిప్యూటీ రేంజ్ అధికారి రంజిత్ తెలిపారు. మండలం లోని చింతపాడు హైస్కూల్‌లో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు ప్రారంభించారు. ఈ వారంలో అన్ని వయసుల ప్రజలకు, వన్యప్రాణులకు మధ్య ఉన్న సంబంధాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం మనం గుర్తుంచుకోవాలి. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది,గార్డు లు వెంకన్న, కృష్ణం రాజు,హైస్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులను ఆదుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





**నరసాపురం,మేజర్ న్యూస్ :** పేద వర్గాల కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం 'ఆటో డ్రైవర్ సేవ' పథకంలో భాగంగా 400 ఆటోలతో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. మొగల్తూరు, నరసాపురం మండలాల మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏడాదికి రూ. 15వేలు ఆర్థిక సహాయం అందజేస్తోందని, శ్రీ శక్తి పథకం కారణంగా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని,ఆటో డ్రైవర్లకు ఎప్పుడైనా సమస్యలు వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 880 మంది ఆటో డ్రైవర్లకు మొత్తం రూ. 1.32 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఆర్డీవో దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎంపీడీవోలు వీరభద్రరావు, త్రిశూలపాని,తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపికృష్ణ,గుబ్బల నాగరాజు,జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మైలా వసంతరావు,బందెల రవీంద్ర,వలవల నాని,మాజీ ఎంపీపీ వాతాడి కనకరాజు,గంట కృష్ణ,ఏఎంసి వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు, వట్టిప్రోలు సతీష్,పోలిశెట్టి నళిని,అంబటి అరుణతో పాటు నియోజకవర్గం లోని జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 6,7 తేదీలలో సత్తెనపల్లిలో చేనేత కార్మిక సంఘం సభలు



**నరసాపురం,మేజర్ న్యూస్:** సత్తెనపల్లిలో 6,7తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వరాష్ట్రమహాసభలుజయప్రదం చేయాలని కోరుతూ శనివారం కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.ఈసందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శిబుడిద జోగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో చేనేత కార్మికుల స్థితిగతులు మరింత దుర్భరంగా ఉన్నాయని అన్నారు. పవర్ లూమ్స్ అధికంగా రావడంతో చేనేత కార్మికులకు చాలీచాలని వేతనాలతో బతకాల్సి వస్తోందని, ధర్మవరంలో అధునాతన యంత్రాల వల్ల చేనేత కుటుంబాలు పనులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారని చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ,వాసారామలింగం, సిద్దాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీ పండుగ గంధమహోత్సవ ఊరేగింపు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హజరాత్ మహబూబ్ సుభానీ( గ్యార్మీ పండుగ ) గంధమహోత్స ఊరేగింపుతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘం అధ్యక్షులు ఎస్.కె చాంద్ బాషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ధర్గా నుంచీ, ఉర్దూ క్యాలెండర్ ప్రకారం ధస్తగిరి మాసంలో 11వ రోజు నుండి 19 రోజుల వారి పెరూ నా ముస్లిం సోదరులు పండగ ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహించు కుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జమత్ అధ్యక్షుడు ఎస్కె చాన్ బాషా మరియు కమిటీ సభ్యులు గురువు (ఫేష్ ఇమామ్) అబ్దుల్ కలమ్ తదితర ముస్లిం పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌లకు చేయూత : ఎమ్మెల్యే బాలరాజు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఎంపీడీవో కిరణ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగనాయకులు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద శనివారం ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక వినాయకుని ఆలయం వద్ద నుండి మార్కెట్ యార్డ్ వరకు ఆటోలు ర్యాలీ నిర్వహించారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తానే స్వయంగా ఆటో నడపడం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆటో డ్రైవర్ల కోసం ప్రతి ఏటా 15 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి,రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలాదేవి,పారేపల్లి రామారావు,పారేపల్లి నరేష్, తోట రవి, మాదేపల్లి శ్రీను, కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## వాసవి మాతకు పూర్ణాహుతి, అభిషేకాలు, పండిత ఆశీర్వాదం



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయితన క్షేత్రంలో దసరా మహోత్సవాలు ముగింపు దసకు చేరుకున్న తరుణంలో వాసవి మాతకు పూర్ణాహుతి, అభిషేకాలు నిర్వహించారు. శ్రీమాన్ చక్క వెంకట రామరమణమూర్తి రాధా దంపతులు చే ముందుగా విఘ్నేశ్వర పూజ, 108 వెండి కలశములతో కలశ పూజ, అనంతరం 108 సువాసినిలతో వెండి కలశములతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తదనంతరం అమ్మవారి మూలవిరాట్టుకుపంచామృతాలు, ఫలరసాలు, సుగంధ ద్రవ్యాలతో,పసుపు కుంకుమలతో విశేష అభిషేకములు జరిగాయి. మహిళలతో లలితసహస్రపారాయణం నిర్వహించారు. వివిధ రకాలైన పుష్పములతో అమ్మవారిని విశేషంగా అలంకరించి పూలంగి సేవలో అమ్మవారు దర్శనమిచ్చారు.

అనంతరం నీరాజన మంత్రపుష్పము తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది భక్తులు అన్నప్రసాదాల స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కర్పేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ పూర్వాధ్యక్షులు పలువురు డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మద్దిలో స్వామివారికి పంచామృత అభిషేకం



**జంగారెడ్డి గూడెం, మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆల యంలో శనివారం ఆలయ ముఖ మండపంపై స్వామి వారి ఉత్సవ మూర్తికి అర్చక స్వాములు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయంకు విచ్చేసిన భక్తులు, భవాని దీక్షదారులు ప్రదక్షిణలు చేసి,స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ. 3,21,918లు సమకూరింది. అయినవిల్లికి చెందిన కె.వీర వెంకట విశ్వేశ్వరరావు (ఆంజనేయ స్వామి గురువులు) స్వామివారి నిత్య అన్నదాన ప్రసాదానికి రూ. 96వేలు విరాళంగా ఇచ్చారు. వారికి స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేసి ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఆదివారం స్వామి వారి కళ్యాణం,హనుమద్ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## ధాన్యం క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ధాన్యం క్వింటాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 బోనస్ ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పట్టెన్నపాలెంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6న జంగారెడ్డిగూడెంలో రైతు సంఘం మండల మహాసభ స్థానిక యుటిఎఫ్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షులు బోడిక రామచంద్ర రావు, మండల కార్యదర్శి బొద్దు రాంబాబు తెలిపారు.

సమావేశంలో రైతాంగ సమస్యలు చర్చించి,పలు తీర్మానాలు చేసి,నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మల్లాబత్తుల కృష్ణ, దాసరి మధు,పలువురు రైతులు పాల్గొన్నారు.

# జవహార్ నవోదయను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికారి






**పెదవేగి,మేజర్ న్యూస్** : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పెదవేగి లోని జవహార్ నవోదయ పాఠశాలను సందర్శించారు.

పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్ర, మంచినీటి సౌకర్యాలు , వైద్య సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, బాలల స్నేహపూర్వక న్యాయ సేవల పథకం 2024 అమల నిమిత్తం గ్రామ గ్రామాలలోని ప్రతి బాలలకు చట్టాల పైన అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటువంటి సౌకర్యాలపై లోపం కలిగిన, అసౌకర్యం కలిగిన 15100 ద్వారా న్యాయ సేవాధికార సంస్థల దృష్టికి తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏలూరు 2వ ఆదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి స్పందన, పాలకొల్లు అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.వి.ఎస్. ఎన్.లక్ష్మీ లావణ్య, తణుకు రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.కృష్ణవేణి,నిడదవోలు అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) షేక్ ఖవాజా రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 వేలతో ఆటో డ్రైవర్లకు ఆర్థిక ఆసరా

## – ఆటో డ్రైవర్లు ఆటోలతో భారీ ర్యాలీలో మంత్రి రామానాయుడు

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రూ 15 వేలు బ్యాంకులో జమ చేసినందుకు కృతజ్ఞతగా పెద్ద ఎత్తున కూటమి నాయకులతో కలిసి ఆటో డ్రైవర్లు ఆటో వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ రోడ్డు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, తాసిల్దార్ కార్యాలయ సెంటర్ మీదుగా మార్కెట్ యార్డ్ ప్రాంగణానికి చేరుకుంది.

అనంతరం సభను నిర్వహించారు. రాజమండ్రిలో ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రామానాయుడు ఫోన్ ద్వారా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో వేలాది మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆటో డ్రైవర్లకు ఆర్థిక ఆసరా కల్పించాలనే ఉద్దేశంతోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రూ 15 వేలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, ఆర్టీవో బద్ధ, ప్రత్యేక అధికారి శ్యాంప్రసాద్, పాలకొల్లు ఎమ్మార్వో మురళీకృష్ణ, పాలకొల్లు పట్టణ సీఐ రజనీ కుమార్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు పసుపులేటి రాజేష్ ఖన్నా, జేమ్స్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, పాముల రజిని, మామిడి శెట్టి పెద్దిరాజు,బోనం నాని, పాలవలస తులసిరావు, పీతల శ్రీనివాస్, కడలి గోపి, ధనాన్ని సూర్య ప్రకాష్ ,దాసరి రత్నం రాజు,తులా రామలింగేశ్వరరావు, శిడగం సురేంద్ర, సాధనాల సూరిబాబు, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, కొల్లి కొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏనుగు సంబరం



**నరసాపురం,మేజర్ న్యూస్** : దసరా సందర్భంగా ప్రతి ఏట వైభవముగా నిర్వహించే ఏనుగు సంబరం శనివారం జరిగింది. తొమ్మిది రోజులపాటు మున్సిపల్ కార్యాలయంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి కుంకుమ పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు ఆసాదులనుత్యాలతో పట్టణంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించి గోదావరిలో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రెశ్రీ వెంకటరమణ, కమిషనర్ ఏం.అంజయ్య ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా పాత బజార్,వైయన్ కాలేజీ మీదుగా వశిష్ట గోదావరి సమీపానికి చేరుకుంది.అనంతరం గోదావరిలో నిమజ్జనం చేశారు.

# ప్రభుత్వ పథకాలు - న్యాయ సేవలపై అవగాహన





**పెదవేగి ,మేజర్ న్యూస్** : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శనివారం పెదవేగి గ్రామంలో జాగృతి పథకం- గ్రామీణ స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు ,ఉచిత న్యాయ సేవలు అమలు పై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల పైన ప్రతి పౌరులకు అవగాహన కలిగించాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ పథకాలను ఉపయోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండవ ఆదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి స్పందన, పాలకొల్లు అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.వి.ఎస్. ఎన్.లక్ష్మీ లావణ్య, తణుకు రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.కృష్ణవేణి ,నిడదవోలు అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) షేక్ ఖవాజా రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పురవీధులలో ఊరేగిన విశ్వదుర్గేశ్వరి మాత





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి సమేత ఆనంద్ ఈశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని గత పది రోజులుగా విశేష అలంకారాల్లో అలంకరించి పూజలు చేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులతో వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు ప్రధాన రహదారులలో సాగింది. గరగలు, తీన్మార్ డప్పులు,డిజె సౌండ్స్, శక్తి కాళికా యేశాలు, కేరళ డప్పులు, కాంతారా డాన్సులు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా,కనుల పండుగగా జరిపారు.ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భవానీ లు, మాతలు,భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.రాష్ట్ర భవన నిర్మాణ, కార్మికుల సంక్షేమ సంఘం చైర్మన్ వలవల బాబ్జి, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాలు





**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక 34 డివిజన్ పవర్ పేటలో వేంచేసియున్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత, శ్రీ విఙ్ఞేశ్వర స్వామి వారి దేవస్థానము,దేవి భూదేవి సమేత,శ్రీ వాసుదేవ స్వామి వారి దేవస్థానం, చెరుకువాడ వారి సత్రం,చుండూరు వారి సత్రం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన ధర్మకర్తల మండలి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# అన్నవరం, ద్వారకాతిరుమలలో నూతన వధూవరుల పూజలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాజమహేంద్రవరంలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి 'నేటి దినపత్రిక సూర్య' డైరెక్టర్ కాళ్ల రామచంద్ర రావు, వెంకట మహాలక్ష్మిల కుమారుడు, నూతన వధూవరుడు ఆదిత్య, నూతన వధువుసాహిత్య వివాహం వైభవంగా జరిగింది. శనివారం ఉదయంవధూవరులు అన్నవరంశ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి వెళ్లి, పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, అర్చకుల నుండి ఆశీర్వచనాలు పొందారు. అక్కడ నుండి నేరుగా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకుల నుండి ఆశీర్వచనాలు పొందారు.

# ఆటో డ్రైవర్‌ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి






**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**పెదపాడు,మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్ సోదరులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పడమే 'ఆటో డ్రైవర్ల సేవలో' లక్ష్యం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పండగ వాతావరణంలో ప్రారంభమైన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమం విజయవాడలో జరుగుతున్న కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వట్లూరు డ్వాక్రా శిక్షణ కేంద్రంలో ఆటో డ్రైవర్ సోదరులతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఆటో డ్రైవర్లు సత్రంపాడు సౌభాగ్య లక్ష్మి గుడి వద్ద నుంచి భారీ ఆటో ర్యాలీ చేపట్టిన ర్యాలీలో స్వయంగా ఆటో నడుపుతూ సభా ప్రాంగణానికి ఎమ్మెల్యే చింతమనేని చేరుకున్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1846 మంది ఆటో డ్రైవర్లకు రూ.2కోట్ల 76 లక్షల 90 వేల రూపాయల సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో చిన్న చిన్న కారణాలతో సైతం ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ డిపార్ట్మెంట్ తో వేదింపులు ఉండేవి అని, కానీ ఇప్పుడు అలాంటి ఉద్దేశ్యపూర్వక వేధింపులు లేకుండా ఉన్నాయని,గోతుల పడి అధ్వాన్నంగా మారిన రోడ్లను కూటమి ప్రభుత్వంలో రూ. 1400 కోట్లుతో మరమ్మత్తు చేశాం అని అన్నారు.

ఉచిత బస్ ప్రయాణం ఇది మీ కుటుంబానికి కూడా వర్తిస్తుంది అని గమనించాలని తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయంగా బిసి, ఎస్సీ ,మత్సకార , వంటి పలు సహకార రంగాల ద్వారా కూడా ప్రోత్సహిస్తాం అని అన్నారు. రూరల్ ప్రాంతాల డ్రైవర్లను ఆదుకుంటాం అని, రూ.25లక్షల వరకు మీ కుటుంబంలో ఎలాంటి వ్యాధి బారిన పడిన ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉండబోతుందని స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేవలం 1846 మందికి మాత్రమే కాకుండా అర్హులైన వారు ఎవరైనా ఇప్పటికీ అందుకోని వారు ఉంటే వారి వివరాలు నమోదు చేయించుకుంటే వారికి కూడా పథకం అమలు జరిగేలా తాను చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, దెందులూరు నియోజ కవర్గ పరిధిలోని వందలాది మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ జిల్లా 316జి గవర్నర్ లయన్ పాపారావు నాయుడు పిలిపు మేరకు లయన్స్ మెంటల్ హెల్త్ అవగాహన వారోత్సవాలలో భాగంగా డైమండ్స లయన్స్ క్లబ్, కైండ్ నెస్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కరిబండి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక లయన్ కాళ్ల గోపి కృష్ణ సౌజన్యంతో శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆద్యాత్మిక పీఠములో నిర్వహించారు. పేరిచర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు లయన్ గట్టిం ప్రవీణ్ కృష్ణలు ప్రారభించి మాట్లాడుతూ దైనందిన జీవితంలో అనేక సమస్యలతో ప్రతి ఒక్కరూ మానసిక పరిస్థితి పాడు చేసుకుంటున్నారని టీవీ లు సెల్ఫోన్ తో నిత్యం గడుపుతూ జ్ఞాపక శక్తిని కోల్పోయిన వారి సంఖ్య పెరుగుతుందని,ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి మానసిక ప్రశాంతత పొందాలని అక్టోబర్ 4 నుండి 12 వరకు ఈ ప్రత్యేకశిబిరం నిర్వహిస్తారన్నారు. నిర్వాహకులు అరా ఫౌండేషన్ పౌండర్ క్లబ్ సెక్రెటరీ లయన్ కరిబండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి మన పూర్వీకులు యోగ సాధన, ప్రాణాయామం, ధ్యానం (మెడిటేషన్) ను ఆచరించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు యోగా సభ్యులు లయన్ గ్రంధి అపర్ణ ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, నున్నా రాంబాబు, దేవి,రామాంజనేయులు, రేణుక, రేఖా, అమ్మాజి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై శక్తి టీం సభ్యులు అవగాహన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు ఏలూరు పట్టణ వ్యాప్తంగా మహిళలకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా,అత్యవసర సమయాలలో పోలీసుల సహాయం పొందడానికి ఉపయోగపడే ముఖ్యమైన నెంబర్‌లు ,శక్తి యాప్ గురించి వివరించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలు తమ భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఏదైనా ఆపద ఎదురైనప్పుడు పోలీసుల సహాయం ఎలా పొందాలో తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:డయల్ 112 ఇది అత్యవసర సేవల కోసం ఉద్దేశించిన ఒకే నెంబర్ పోలీసు అగ్నిమాపక వైద్యపరమైనటువంటి అంశాలలో ఈ నెంబర్ ద్వారా పొందవచ్చు.ఏదైనా ఆపద లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు తక్షణమే ఈ నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. 181 ఉమెన్ హెల్ప్‌లైన్ ఇది మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్ గృహ హింస, వేధింపులు, లైంగిక దాడులు లేదా మరేదైనా సమస్య ఎదురైనప్పుడు మహిళలు ఈ నెంబర్‌కి కాల్ చేసి సహాయం పొందవచ్చు. ఈసేవ 24గంటలు అందుబాటులో ఉంటుంది, ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచుతారు.శక్తి యాప్ 7993485111శక్తి యాప్ అనేది మహిళల భద్రత కోసం రూపొందించబడిన ఒక మొబైల్ అప్లికేషన్.ఆపద సమయంలో యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కడం ద్వారా తక్షణమే సమీపంలోని పోలీసులకు,ముందుగా నిర్దేశించిన నెంబర్‌కు (కుటుంబ సభ్యులు/స్నేహితులు) సందేశం,మీ ప్రస్తుత స్థానం చేరుతుందని శక్తి టీం సభ్యులు వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి శాశ్వత భవనాలు నిర్మించాలి

**– జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల కి పి.డి.ఎస్.యు వినతి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొనడానికి ఏలూరు వచ్చిన జిల్లా ఇన్చార్జి శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి శాశ్వత భవనాలు నిర్మించాలని కోరుతూ పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకినాని ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ కోట దిబ్బ లో గల జూనియర్ కళాశాల భవనములలో డిగ్రీ క్లాసులు ప్రారంభించి 17 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ నేటికీ శాశ్వత భవనాలు నిర్మించకపోవడం ప్రభుత్వాల వైఫల్యమేనని అన్నారు. పి.డి.ఎస్.యు దఫ దఫాల పోరాటాల ఫలితంగా అదే కాంపౌండ్‌లో య 3.60 సెంట్‌ల ఎకరాల స్థలం కేటాయించారని కానీ నిధులు కేటాయించకపోవడం వలన నేటికీ శాశ్వత భవనాల కల కలగానే మిగిలిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వై.యశ్వంత్, సిహెచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ప్రైవేట్ హెల్పర్‌కు తీవ్ర గాయాలు



**కామవరపుకోట/జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** కామవరపు కోట మండలం ఆడమిల్లి శివారు మద్దుకూరులో శనివారం మధ్యాహ్నం విద్యుత్ ప్రమాదంలో బోనాల వంశీ అనే యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. వంశీ ఒక లైన్ మెన్ దగ్గర ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తున్నట్లు తెలిసింది.11 కెవి విద్యుత్ లైన్ సరిచేయటానికి వంశీ కరెంట్ పోల్ ఎక్కగా ఆకస్మికంగా కరెంట్ రావడంతో షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఏలూరులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మేము ఎల్ సి ఇవ్వలేదని,ఇవ్వకుండానే అతను ఎక్కాడాని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకున్న కూటమి ప్రభుత్వం





**కైకలూరు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేర కైకలూరు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ఆటో డ్రైవర్లు సేవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నర్సింహారావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కైకలూరు మార్కెట్ యార్డ్ నందు పెద్ద ఎత్తున పండగ వాతావరణం అంతరించుకుంది. ఈ నేపథ్యంలో నాయకులు పాల్గొని ఆటో డ్రైవర్ సేవ పథకానికి శ్రీకారం చుట్టారు. సొంత ఆటో, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు కూటమి సర్కార్ ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకువచ్చింది. శనివారం మార్కెట్ యార్డ్ వద్ద కూటమి నాయకుల చెక్కులు అందించటం జరిగింది. నాలుగు మండలాల నుండి అర్హులైన ఆటో డ్రైవర్ల సంఖ్య 1209 మందికి 1,83,35వేల రూపాయలు ఆటో డ్రైవర్ల ఖాతాలో జమ కానున్నాయి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వివిధ కార్పొరేషణ్ డైరెక్టర్లు టిడిపి,జనసేన, బిజెపి నాలుగు మండలాల అధ్యక్షులు,రవాణా శాఖ అధికారులు,మండల ప్రజాపరిషత్ సిబ్బంది. సచివాలయం సిబ్బంది.ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.